

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 308 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 05, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# రాజ్యాంగంతో రాజకీయాలు





దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక దాడులు రాజ్యాంగ అనిచివేతకు రాజకీయాలే కారణం

భారత రాజ్యాంగాన్ని కాపాడుతామన్నోళ్ళు కాలరాస్తున్నారు

స్వతంత్ర్య భారతదేశంలో రాజకీయాలు రాటు తేలుతున్నాయి.

భారతదేశంలో గాంధీ గొప్పోడా గాడ్సే గొప్పోడా ?

ఇతర మతస్తుల తల్లులను బూతులు తిట్టకుండా ఉండలేకపోతున్న దేశభక్తులు దేశభక్తి పేరు మీద ఏం సంస్కృతిని తయారు చేస్తున్నారు

39 వేల రైలు చక్రాల టెండర్ను చైనాకుప్పగించిన మోడీ

ఓటర్లకు లంచంగా ప్రజాధనామా ఎంతటి సిగ్గుచేటు!?

గాంధీయవాదాన్ని పూజిస్తారు గాడ్సేను గౌరవిస్తారు మానవత్వం అంటే అదేనేమో. డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక దాడుల వల్ల భారత రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం పొంచి ఉందని డాక్టర్ బరిగెల శివ అన్నారు. భారత రాజ్యాంగంతో రాజకీయాలు ఆడుతున్న ప్రభుత్వాలు అంతా ఒక్కటై రహస్యంగా రాజ్యాంగాన్ని నిర్మూలించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఎవడు మనోడు ఎవడు పరాయోడో అర్థం చేసుకోలేనంత రహస్యపు కుట్రలతో కూడిన రాజకీయాలను చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి రాజకీయ నాయకునికి మనస్సాక్షి అనేది ఒకటి ఉంటుందని పైకి కనిపించే రాజకీయ నాయకులు నీతులు మాట్లాడుతూ ప్రజాసేవలకు అతీతంగా పనిచేస్తున్నామని పొగడ్తలకు సంబంధించిన ప్రస్తావనలను ప్రస్తావిస్తూ మనస్సాక్షిలోని నిజమైన వ్యక్తిత్వ భావాలను క్రియా రూపంలో చేసి నిరూపిస్తూ ప్రజలకు సామాన్యులకు బడుగు బలహీన వర్గాలకు ప్రజాస్వామ్య వాదులకు మేధావులకు అన్ని వర్గాల ప్రజలకు అర్థం కాకుండా భారత

- మిగతా 2లో..



## నూతన డీ.జీ.పీని కలిసిన మందకృష్ణ మాదిగ

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ శివధర్ రెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎం.ఆర్.పి.ఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ. తెలంగాణ రాష్ట్రం ఇటీవల నూతనంగా డీ.జీ.పీ గా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి కార్యాలయంలో ఎం.ఆర్.పి.ఎస్ అధినేత మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించినందున శాలువా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.


## భారీగా నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు

దాడులుచేసి తయారీ కేంద్రం గుర్తింపు

రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం

నిర్వాహకులపై కేసులు నమోదు

2



## బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

3

పాట్నాలో అఖిలపక్ష నేతలతో చర్చలు

ఒకేవిడత ఎన్నికలు నిర్వహించాలని కోరిన జెడియూ







## హేతుబద్ధమైన హామీలే ఇవ్వాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ

2

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రజలకు ఇచ్చే హామీల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసి) స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆచరణలోకి రాని, గాలిలో తేలే హామీలు ఇకపై అనుమతించబడవు అని పేర్కొంది. - హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రాజ్యాంగంతో రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగంపై రహస్యపు అణిచివేతను రహస్యపు రాజకీయాలను కొనసాగిస్తున్నారని బాధ వ్యక్తం చేశారు.ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఏకైక పోరాటం భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని లేదంటే దేశం సమూలంగా విచ్ఛిన్నమైపోయి నాశనమైపోయే ఆస్కారం ఉందని దానివల్ల ప్రజాస్వామ్యవాదుల హక్కులు పేదవాళ్ల హక్కులు పూర్తిగా నశించి వేయబడి మత రాజకీయాలకు పాల్పడుతున్న స్వార్ధపరులదే దేశం అనే విధంగా తయారు తయారు చేయబడుతుందని దాని లోతైన ప్రమాదాన్ని క్షేత్రస్థాయిలో పసిగట్టాల్సిందిగా దేశ ప్రజలకు విన్నవించారు.ప్రతిపక్షపు పార్టీలలోని సాదరణ కార్యకర్తలు,ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, దేశానికి ప్రమాదం అంటూ దేశానికి ముప్పు అంటూ అందుకే ముందస్తుగా అ దుపులోనికి తీసుకుంటున్నామని తప్పుడు సాంకేతాలను సృష్టిస్తున్న ప్రభుత్వాలు అత్యాచారాలు మానభంగాలు దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను జాతీయ ఆస్తులకు హక్కుదారులుగా భావిస్తూ కోర్టులలో కేసులు వేసి జైల్లోకెళ్లి బయటకు తీసుకువస్తున్నారని అన్నారు.11 సంవత్సరాలుగా దేశంలో పెరిగిపోయిన కిరాతకమైన హత్యాచారాలను హత్యలను పరిగణలోనికి తీసుకుంటే ప్రపంచంలోకెల్లా మొట్టమొదటి స్థానంలో భారతదేశమే ఉంటుందని దానిని దేశ ప్రజలు ఇకనైనా గుర్తించాలన్నారు.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలతో పనిలేకుండా కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయి రాజకీయ స్వార్థాల కోసం ప్రభుత్వాలను నిలబెట్టుకోవడం కోసం ఆర్థిక లావాదేవీల స్వలాభాలను అభివృద్ధి పరచుకోవడం కోసం దేశాన్ని భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రస్తుతం దేశంలో కష్టతరమైన విషయాలలో ప్రధానమైనవిగా సామాన్య ప్రజలను మౌలిక వసతుల నిత్యావసరాలకు నోచుకోకుండా చేయడమే ప్రభుత్వాల లక్ష్యాలుగా మారిపోయిందని తెలిపారు.భరతమాతను గౌరవిస్తున్న దేశభక్తులు భారతదేశంలోని స్త్రీలు బంగారం ధరించుకోవాలంటే భయపడిపోయే విధంగా బంగారం ధరను భగభగ మండే రీతిలో 30 వేల తులం బంగారాన్ని ఒక లక్ష పదివేలకు పైన పెంచి ధనవంతుల పాలు చేశారని అన్నారు.450 రూపాయల గ్యాస్ ను 1100కు చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు.30 రూపాయల పెట్రోల్ ను 110 రూపాయలు చేసి నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు.ఏడు శాతం ఉన్న జీఎస్టీని 27 శాతానికి పెంచి దేశ ప్రజలను విచక్షణ రహితంగా దోచుకోవడమే కాకుండా పేద ప్రజలు సాదారణ ప్రజలు రైతులు అణగారిన కుటుంబాల నుండి పన్నులను బలవంతంగా వసూలు చేసి లక్షల కోట్ల రూపాయలను వ్యాపారస్తులకు కట్టబెట్టడంతో పాటు స్థాయికి మించిన ఆస్తులను కూడబెట్టుకుంటున్నారని తీవ్రంగా తప్పుపట్టారు.ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కాలేజీలో నిర్వహణను ప్రైవేట్ పరం చేస్తూ విద్యాహక్కులను కాలరాయాలనుకుంటున్న ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేయాల్సింది పోయి దళితవాడలో 5 వేల గుళ్లను కట్టిస్తామని ప్రకటించడం నాయకుల గొప్పతనంగా భావించాలన్నారు.పరిశ్రమలను నడిపిస్తున్న వాళ్లకు వ్యాపారాలను చేసుకుంటున్న వాళ్లకు నూతనంగా పరిశ్రమలను నిర్మించుకున్న వాళ్లకు ప్రభుత్వాలు పన్నుల రూపంలో ఎక్కడ లేని రాయితీలను ఇస్తూనే అట్టి భారాన్ని పేద ప్రజలపై రుద్ది విపరీతమైన పన్నులు పెంచి బలవంతపు వసూళ్లతో ప్రజల ప్రాణాలను తోడేస్తున్నారన్నారు.ఇదంతా కేవలం అన్ని రాజకీయ పార్టీల కుట్రలో భాగంగా రాజ్యాంగంపై నేరుగా దాడి చేయలేక సాధారణ ప్రజలకు కల్పించిన హక్కులను కాలరాస్తే పరోక్షంగా భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని భావిస్తున్నటువంటి ప్రభుత్వాలు కొంత మేరకు ప్రత్యక్షంగా మరికొంత మేరకు పరోక్షంగా భారత రాజ్యాంగంపై విచక్షణారహితమైన దాడులను కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం దేశంలో ప్రధాన అంశంగా మారిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం (భర్త) దేశ ఎన్నికల నియమావళిపై 2023లో జరిగిన కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఎన్నికపై ఏకపక్ష నిర్ణయంగా త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి లేకుండా ఆర్డినెన్స్ చేయడం దేశ ఎన్నికల నియమావళిని భారత రాజ్యాంగాన్ని నిలువునా చీల్చే నిర్ణయంగా భావించాలన్నారు.మరోవైపు బీహార్ ఎన్నికలలో రాజ్యాంగ విరుద్ధంగా నెగ్గడానికి 75 లక్షల మంది ప్రజలకు 10,000 చొప్పున అకౌంట్లో డబ్బులు వేయడం రాజకీయ దుమారం లేపుతుందన్నారు.నిజంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రజలపై ప్రేమానురాగాలు ఉంటే అన్ని రాష్ట్రాల్లోని పేదలకు 10,000 చొప్పున డబ్బులు ఎందుకు చెల్లించడం లేదని నిలదీశారు.గతంలో డిమోనటైజేషన్ జరుగకముందు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి దేశ ప్రజల అకౌంట్లో ఒక్కక్కరి చొప్పున 15 లక్షల రూపాయలు చెల్లిస్తామని ప్రమాణం చేసిన ప్రభుత్వం నేటికీ మొండి చేయి చూపడం ప్రజల్ని మోసగించడమే అన్నారు.అదే బీహార్ లో ఇసుక మాఫియాను అడ్డుపడుతున్న గ్రామస్తులను చేతులు వెనుక కట్టేసి కూర్చోబెట్టి పోలీసులు ప్రజలను అదుపులో తీసుకుని ఐదుగురు ఆడవాళ్లను ఒక చిన్న పాపను జైలుకు పంపిన బీహార్ పోలీసుల నిజాయితీ దేశ ప్రజలు గమనించాలన్నారు.మొన్నటికి మొన్న ఒక జడ్జి ఇంట్లో కోట్ల రూపాయల నోట్ల కట్టలు స్వాధీనం చేసుకోబడగా అతనిపై కనీస చర్యలు తీసుకోకుండా ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టు జడ్జిగా కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఏమనాలో దేశ ప్రజలకే తెలియాలి అన్నారు.ఒక వ్యక్తి వంద రూపాయలు లంచం అడిగాడని తప్పుడు కేసులో ఇరికించబడగా 39 సంవత్సరాల తర్వాత హైకోర్టు అతడు నిర్దోషి అని తేల్చడంతో అప్పటికే అతని కుటుంబం సర్వనాశనం అయిపోవడాన్ని గమనిస్తూ దేశ న్యాయస్థానాలు ఎవరి కోసం పని చేస్తున్నాయో దేనికోసం పనిచేస్తున్నాయో దేశ ప్రజలు గమనించాల్సిన వారై ఉండాలన్నారు.భారత రాజ్యాంగం ప్రమాదంలోనికి పడడానికి ప్రధానమైన కారణం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రాజ్యాంగం పూర్తిగా బంధించబడుతుందని రాజకీయ నాయకులు భారత రాజ్యాంగం అణిచివేయడాన్ని రాజకీయ స్వలాభాలకు మాత్రమే వాడుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.భారత రాజ్యాంగానికి వంగి వంగి దండం పెట్టే దేశ స్థాయి నాయకులు దేశంలో సృష్టిస్తున్న అంతర్గత అలజడులకు కారుకులెవరో వాళ్లకు తెలియదా అంటూ ప్రశ్నించారు.దేశం కోసం పోరాడే వాళ్లను కిరాతకంగా పొట్టన పెట్టుకోవడం భారత రాజ్యాంగంపై రాజకీయాలు చేయడమే అన్నారు.గాంధీయవాదాన్ని పూజిస్తూనే నాదూరం గాడ్సేను గౌరవించే దేశభక్తులను ఏమనాలో ప్రజలు గమనించాల్సిన వారై ఉండాలన్నారు.చీకటి రాజకీయాలతో బలవుతున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకొని తీరాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం ఏర్పడక ముందు దేశ ప్రజల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని ప్రస్తుతం భారతదేశంలో అలాంటి పరిస్థితిలో తలపిస్తున్నాయని గుర్తుకు చేశారు.మాటలు ఎవరైనా మాట్లాడతారని కానీ వాటిని నిలబెట్టుకోవడంలో మాత్రం ఎంత మంది రాజకీయ నాయకులు నిజాయితీగా ప్రవర్తిస్తున్నారో గుర్తుంచుకోండి అన్నారు.ఆత్మగౌరవంతో బ్రతికేవాడు ఎంతకైనా తెగించి మాటమీద నిలబడతాడని అలా కాకుండా రాజకీయాలను దుబారాగా వాడుతూ రాజ్యాంగంపై దాడులు చేస్తున్నారన్నారు.రాజకీయ అధికారం అహంకారాన్ని పెంచుతుందని అట్టి అహంకారం గర్వం రూపంలో పతనానికి దారితీస్తుందని దానిని తలపొగరు నెత్తికెక్కించుకునే ప్రతి రాజకీయ నాయకుడు గుర్తుంచుకోవాలన్నారు.దేశాన్ని దరిద్రం లోనికి నెట్టివేస్తూ సంవత్సరాల కాలం పాటు ఏం చేస్తున్నారో పాలకులకు విచక్షణ జ్ఞానం లేకుండా పోతుందన్నారు.భారత రాజ్యాంగం పేదలకు అండగా నిలుస్తుందని కుట్ర పన్నుతున్న ప్రభుత్వాలు క్రమక్రమేనా భారత రాజ్యాంగంపై విషపు కుట్రలను పన్నుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రభుత్వాలకు 80 శాతం బలం ఉందని విర్రవీగుతున్నారని అదే సమయంలో పాఠశాలల్లోనికి అడుగుపెట్టనివ్వని బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన సంగతిని గుర్తించిన దేశభక్తులు 79 సంవత్సరాల తర్వాత రాజ్యాంగంపై విరోచక దాడులు చేస్తున్నారని గుర్తు చేశారు.అసలుకు దేశాన్ని ఏం చేద్దాం అనుకుంటున్నారో ప్రభుత్వాలకే తెలియడం లేదన్నారు.భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలపై సామూహిక దాడి జరుగుతుండగా పోలీస్ యంత్రాంగం అధికార యంత్రాంగం ప్రభుత్వాలకు వెన్ను దండగ నిలవడాన్ని రాజ్యాంగ అణిచివేతలో భాగంగా గుర్తించాలన్నారు.ఒకే పార్టీ ఒకే మతం ఒకే దేశం ఒకే సమాధి అనే దిశగా అడుగులు వేయాలనుకుంటున్న ప్రభుత్వాలు భారతదేశాన్ని సమూలంగా వెనక్కి నెట్టేస్తూ విపరీతమైన ఆర్థిక దాడులను చేస్తున్నారన్నారు.లక్షల కోట్ల దుబారా ఖర్చులు చేస్తున్న ప్రభుత్వాలు దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్నాయని మండిపడ్డారు.కాలానుకూలంగా భారత రాజ్యాంగంతో రాజకీయలాడుతున్నారని దేశంలో పెరిగిపోతున్న సామాన్య ప్రజల అణిచివేతే దానికి ప్రధాన కారణమని గుర్తు చేశారు.వందేళ్ల చరిత్ర కలిగిన సంస్థలు దేశం కోసం ఒరగబెట్టింది ఏమీ లేదు గాని గర్వంగా చెప్పుకోవడానికి మాత్రం ప్రభుత్వాలు అండదండలు ఉన్నాయని చెప్పాలన్నారు.అదే వందేళ్ల చరిత్ర కలిగిన సంస్థలు దేశాన్ని బొంద పెట్టేదాకా వదిలేలా లేరని దేశ ప్రజల ఆత్మగౌరవంపై అగౌరవమైన పోరాటం జరుగుతుందని అదే భారత రాజ్యాంగ అణిచివేతకు దారితీస్తుందన్నారు.30 నుండి 140 కోట్ల జనాభాను దోచుకోవడంలో ముందుంటున్న ప్రభుత్వాలు స్వాతంత్ర భారత దేశంలో పోరాడి ప్రాణాలర్పించిన దేశభక్తులు ఎవరో గుర్తించండి అన్నారు.ప్రజల ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వాలకు భగవత్ స్వరూపంలో కాలం చెల్లుబాటు తప్పదని హితవు పలికారు.

# మరోమారు హైడ్రా దూకుడు

**కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత**
**హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా**
**దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించండం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళు గా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలవ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.




# మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం

**మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. రామ్ కుమార్**

**హుజూరాబాద్ జై భీమ్ న్యూస్**

మిషన్ భగీరథ ఆధ్వర్యంలో నడుస్తున్న 125 ఎం ఎల్ డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఎల్ఎండి కాలనీలో క్లియర్ వాటర్ పంపింగ్ మెయిన్ లైన్ మరమ్మత్తు పనులు చేపడుతున్న నేపథ్యంలో తేదీ 05.10.2025 ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు నీటి సరఫరా నిలిపివేయబడనుంది. ఈ మరమ్మత్తుల కారణంగా మానకొండూర్, హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలకు తాత్కాలికంగా నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు హుజూరాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని, అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హేతుబద్ధమైన హామీలే ఇవ్వాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రజలకు ఇచ్చే హామీల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసి) స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆచరణలోకి రాని, గాలిలో తేలే హామీలు ఇకపై అనుమతించబడవు అని పేర్కొంది.

**హామీలు వాస్తవాధారితంగా ఉండాలి**

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించే హామీలు ప్రజల అంచనాలకు దగ్గరగా, అమలు చేయదగినవిగా ఉండాలని ఎస్ఈసి సూచించింది. ప్రజలకు కలల లోకాన్ని చూపేలా కాకుండా, ప్రభుత్వ నిధులు, వనరులను దృష్టిలో పెట్టుకుని వాస్తవ ఆధారిత హామీలను మాత్రమే ప్రకటించాలి అని అధికారులు తెలిపారు. ప్రతి హామీ వెనుక దాన్ని అమలు చేయడానికి కావలసిన ఆర్థిక వనరులు, వాటిని సమకూర్చుకునే మార్గాలు విపులంగా ఇవ్వాలని ఆదేశించింది. "డబ్బు లేకుండా, వనరులు లేకుండా ప్రకటించే హామీలు మాయ మాటలే అవుతాయి అని ఎస్ఈసి వ్యాఖ్యానించింది.

**పంచాయతీరాజ్ చట్టం–2018 ఆధారంగా మార్గదర్శకాలు**

పంచాయతీరాజ్ చట్టం%–%2018లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా, మేనిఫెస్టోలు విడుదల చేసే సమయంలో పార్టీలు, అభ్యర్థులు పాటించాల్సిన పలు మార్గదర్శకాలను ఈసారి స్పష్టంగా గుర్తు చేసింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెంపు, జవాబుదారీతనం బలపరచడమే లక్ష్యమని స్పష్టం చేసింది. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలకు పాల్పడితే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని, భవిష్యత్తులో అలాంటి వాటిని అనుమతించబోమని ఎస్ఈసి హెచ్చరించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మకం నిలబెట్టుకోవాలంటే ప్రజలకు నమ్మకమైన వాగ్దానాలు ఇవ్వడమే మార్గమని హితవు పలికింది. అసాధ్యమైన హామీలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు ఇక సహించబోము. ఎన్నికల తరువాత ఆచరణలో పెట్టగలిగే హామీలే ఇవ్వాలి. అవే ప్రజలకు ఉపయోగకరమయ్యే హామీలు అని రాష్ట్ర ఎన్నికల సంఘం బహిరంగంగా హెచ్చరించింది.

# జంట జలాశయాలకు భారీగా వరదనీరు

**మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల**
**అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

# పేటబషీరాబాద్ యువతి ఆత్మహత్య

**పెదనాన్న శ్రీనివాస్ అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**


హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిస్తున్నాడని శుక్రవారం ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది. 'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఇంటింటికీ బాకీ కార్డులు

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి**
**గండ్ర వెంకట రమణా రెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా (రేగొండ) జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శనివారం రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి, దమ్మన్నపేట గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బాకీ కార్డులు పంచిపెట్టి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ %-% కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడిందో ఈ కార్డులు చెబుతున్నాయి అని అన్నారు. ఓటు వేయించే సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అన్నీ మాయమాటలేనని ఇప్పుడు బట్టబయలవుతోంది. ఈ మాయ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు" అని హెచ్చరించారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ నాయకులు వచ్చినప్పుడు %-% మాకు ఇచ్చిన హామీలు ఎక్కడ? అని ప్రజలు ప్రశ్నించాలి అని పిలుపునిచ్చారు. గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ... ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాయలతోనే నడుస్తోంది. హామీలు నెరవేర్చకపోవడం ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసినట్లే. ఇకపై ఈ మోసపూరిత పాలనను ప్రజలు భరించరు అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మండల స్థాయి నేతలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.



## దామోదర్ రెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నాయిని నివాళి



**సూర్యాపేట జిల్లా (తుంగతుర్తి) జై భీమ్ న్యూస్**

ఇటీవలే పరమపదించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి శనివారం తుంగతుర్తిలో నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ సందర్భంలో నాయిని మాట్లాడుతూ, దామోదర్ రెడ్డి అభిమానాన్ని, అనుభవాన్ని, ఆప్యాయతను పంచుకున్న మహనీయులు. వారి లేని లోటు తీరనిది. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆయన మరణం అపారమైన లోటు" అని పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించిన ఎమ్మెల్యే నాయిని, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు తన అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొని, పాడె మోసిన టీపీసీసీ అధ్యక్షుడు,మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు





**జై భీమ్ న్యూస్ (సూర్యాపేట) :**

తుంగతుర్తి పట్టణంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న టీ.పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు. దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంతరావు తో కలిసి దామోదర్ రెడ్డి పాడే మోసిన టీ.పీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, దామోదర్ రెడ్డి అంత్యక్రియలకు వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు.

## కోయంబత్తూరులో జాతీయ మోటార్‌స్పోర్ట్స్ పోటీలను ప్రారంభించనున్న కే.టీ.ఆర్

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**




10వ ఎఫ్.ఎం.ఏ.ఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలకు ముఖ్య అతిథిగా కే.టీ.ఆర్. పోటీల్లో 101 కాలేజీల నుంచి 1300 మందికి పైగా యువ ఇంజనీర్ల భాగస్వామ్యం మరో జాతీయ స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరుకానున్నారు. అక్టోబర్ 11న కోయంబత్తూరులోని కుమారగురు ఇన్‌స్టిట్యూషన్స్‌లో జరగనున్న 10వ ఎఫ్ఎంఏఈ (ఎఫ్.ఎం.ఏ.ఈ - ఫ్రాటర్నిటీ అఫ్ మెకానికల్ అండ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్) నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ కాంపిటీషన్ 2025 ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఫ్రాటర్నిటీ ఆఫ్ మెకానికల్ అండ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ (ఎఫ్.ఎం.ఏ.ఈ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలో దేశవ్యాప్తంగా 101 కాలేజీల నుంచి 70కి పైగా విద్యార్థి బృందాలు, మొత్తం 1300 మందికి పైగా యువ ఇంజనీర్లు పాల్గొననున్నారు. విద్యార్థులు తమ స్వయంగా రూపొందించిన వాహనాలు, వినూత్న ఆవిష్కరణలను ఈ వేదికపై ప్రదర్శిస్తారు. ఈ ప్రాజెక్టులను అంతర్జాతీయ స్థాయిలోని అగ్రగామి ఆటోమోటివ్ కంపెనీలకు చెందిన 25 మంది నిపుణుల జ్యూరీ సభ్యులు మూల్యాంకనం చేయనున్నారు. కే.టీ.ఆర్ కు పంపిన ఆహ్వానంలో ఎఫ్.ఎం.ఏ.ఈ సంస్థ.. ఆయన నాయకత్వాన్ని, మోటార్‌స్పోర్ట్స్ పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రత్యేకంగా ప్రశంసించింది. ముఖ్యంగా హైదరాబాద్‌కు ఫార్ములా-ఈ (ఫార్ములా.ఈ) రేసింగ్‌ను తీసుకురావడం ద్వారా తెలంగాణను గ్లోబల్ మోటార్‌స్పోర్ట్ మ్యాప్‌పై నిలబెట్టడంలో కే.టీ.ఆర్ పోషించిన పాత్ర అభినందనీయమని కొనియాడింది. సుస్థిరమైన మొబిలిటీ, అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ (తయారీ), మరియు ఆవిష్కరణల వ్యవస్థను (ఇన్నోవేషన్ ఎకోసిస్టం) ప్రోత్సహించడంలో ఆయన చూపిన చొరవ దేశవ్యాప్తంగా వేలాది మంది యువ ఇంజనీర్లకు స్ఫూర్తిని ఇచ్చిందని ఎఫ్.ఎం.ఏ.ఈ పేర్కొంది.ఈ పోటీ భారత దేశంలోని అత్యున్నత విద్యార్థి-కేంద్రీకృత ఇంజనీరింగ్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటిగా పరిగణించబడుతోంది. ఇది పరిశ్రమ, విద్యా రంగాల మధ్య అంతరాన్ని తగ్గించడంతో పాటు, భవిష్యత్తు ఆటోమోటివ్ టెక్నాలజీలకు భారతదేశాన్ని ఒక కేంద్రంగా నిలబెట్టే లక్ష్యంతో కృషి చేస్తోంది.

## ట్రావెల్స్ బస్సులో మత్తు పదార్థాలు - డ్రైవర్ ఆరెస్టు

**తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో భారీ డ్రగ్స్ పట్టివేత**




**సంగారెడ్డి జిల్లా జై భీమ్ న్యూస్**

మడ్గి గ్రామ శివారు టెలంగాణ - కర్ణాటక అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద ఎక్సైజ్ అధికారులు భారీ డ్రగ్స్ రవాణాను అడ్డుకున్నారు. గోవా నుండి హైదరాబాద్ వస్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును తనిఖీ చేసిన సమయంలో 46 కిలోల నైట్రోజెఫమ్ మత్తు పదార్థాలు స్వాధీనం అయ్యాయి. ప్రాథమిక విచారణలో గుల్బర్గాలో ఓ వ్యక్తి ఈ మత్తు పదార్థాలను బస్సులో ఎక్కించినట్టు తేలింది. వాటిని హైదరాబాద్‌లో స్వీకరించాల్సి ఉందని బస్సు డ్రైవర్ పోలీసులకు తెలిపాడు. స్వాధీనం చేసిన నైట్రోజెఫమ్ విలువ రూ.73,12,50 గా అంచనా వేయబడింది. ఘటనలో బస్సు డ్రైవర్‌ను అరెస్టు చేసి, బస్సును కూడా ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## కుటుంబ వ్యవస్థను కాపాడాల్సిన పరిరక్షించాల్సిన బాధ్యత మనపై వుంది.క్రైమ్ ఏసీపీ సదయ్య




**జై భీమ్ న్యూస్ (వరంగల్) :**



కుటుంబ వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత మహిళా పోలీసులపై అధికారులపై వుందని క్రైం ఏసీపీ మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ కు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా క్రైం ఏసీపీ శనివారం రంగం పేట లోని వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్ 1 సందర్శించారు. తనిఖీల్లో భాగం స్టేషన్ సంబంధించిన రికార్థులను పరిశీలించడం తో పాటు కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్ లను పరిశీలించడంతో పెండింగ్ కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో కేసులు, నిందితుల అరెస్ట్ సంబంధించిన వివరాలను స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సూర్యప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాఖపరమైన సమస్యలపై స్టేషన్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య జరిగే గోడవలపై స్టేషన్ కు వచ్చే బాధితులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి భార్య భర్త మధ్య సఖ్యతను కుదర్చడమే మన లక్ష్యం పనిచేయాలని, అలాగే మహిళా బాధితులకు సరైన రీతిలో న్యాయం కూడా అందించాలని ఏసీపీ తెలియజేశారు.

## వరంగల్ మహానగరంలో ఆర్.ఎస్.ఎస్ రూట్ మార్చ్

**వరంగల్ జై భీమ్ న్యూస్**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్.ఎస్.ఎస్) శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం వరంగల్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో రూట్ మార్చ్ (పథసంచలన్) నిర్వహించనున్నారు. ఆర్.ఎస్.ఎస్ మహానగర సంఘ చాలకులు డాక్టర్ బందెల మోహన్ ప్రకటనలో తెలిపారు. కాజీపేట, భవానీనగర్, విశ్వవిద్యాలయ నగర్, హసన్‌పర్తి నగర్, హనుమకొండ నగర్, కాశీబుగ్గ నగర్, ఖిలానగర్, వరంగల్ నగర ప్రాంతాల్లో ఈ పథసంచలన్ జరుగనుంది. వేలాది మంది స్వయం సేవకులు గణవేశ (యూనిఫాం) ధరించి ఈ రూట్ మార్చ్‌లో పాల్గొననున్నారు. ముందువరుసలో వాహనంపై భారతమాత, డాక్టర్ హెచ్.డీ. హెగ్డేవార్ (డాక్టర్ జీ), గురూజీ గోల్వాల్కర్ చిత్రపటాలతో పాటు భగవద్ ధ్వజం అలంకరించి ఉంటుందని తెలిపారు. మధ్యలో ఘోష్ వాద్య బృందం ఆనక్, వంశీ, పణవ, త్రిభుజి, జల్లరి, శంఖ, శృంగ వాయిద్యాలను వాయిస్తూ నడుస్తుంది. వీరికి ఘోష్ ప్రముకుడు నేతృత్వం వహిస్తారు. వారి వెనక స్వయం సేవకులు గీతాలాపన చేస్తూ పథసంచలన్ కొనసాగిస్తారు. హిందూ సమాజంలో జాగృతి, స్ఫూర్తిని కలిగించే ఉద్దేశ్యంతో దేశవ్యాప్తంగా శతజయంతి సందర్భంగా ఆర్.ఎస్.ఎస్ ఈ రూట్ మార్చ్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని డాక్టర్ బందెల మోహన్ వివరించారు.




## కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సహాయక కేంద్రంను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రం 24/7 పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని జిల్లా ప్రజలకు సూచించారు.

## సంగారెడ్డి ఎస్సై రవీందర్ పై సస్పెన్షన్ వేటు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రవీందర్‌పై లంచం కేసులో విరుచుకుపడ్డ ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. తాజాగా వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం ఒఓ కేసు విచారణలో ఎస్సై రవీందర్ లంచం డిమాండ్ చేసి బాధితుడిని వేధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వేధింపులను తట్టుకోలేక లోకేష్ అనే యువకుడు మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై లోకేష్ భార్య ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, మల్టిజోన్-%××% ఐజీ ఆదేశాల మేరకు విచారణ జరిపి, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. మృతుడి భార్య ఫిర్యాదుతో ఎస్సై రవీందర్‌ను సస్పెండ్ చేసి, మరింత దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ కార్యాచరణ : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ (వరంగల్) :**

జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.సి.పి అంకిత్ కుమార్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్), సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు,చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, రూట్ మ్యాప్ల తయారీ, రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతుల మంజూరు వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, మొదటి విడతలో 5 మండలాలు, రెండవ విడతలో 6 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. ఎన్నికల శాంతియుత నిర్వహణకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)ను కఠినంగా అమలు చేయాలని, జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి లైవ్ వెబ్ కాస్టింగ్, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే, ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు టాయిలెట్స్, ఫర్నిచర్, ర్యాంప్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రహరీ గోడలు లేని పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో రూట్ మ్యాప్లు రూపొందించాలని, రాజకీయ పార్టీల ప్రచారాలకు అవసరమైన అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని నియమించి, ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ కల్పించాలని అన్నారు.ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, అక్రమ ప్రచారాలు వంటి ఉల్లంఘనలపై నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని,ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం యేదైనా సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరుకూ భద్రతతో కూడిన వాతావరణంలో ఓటు వేసే అవకాశం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ రామి రెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు,ఎం.పి.డి.ఓ లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.పీ.టీ.సీ, జెడ్.పి.టి.సి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి






**జై భీమ్ న్యూస్, (వరంగల్) :**

శనివారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈఓ రామిరెడ్డి తో కలసి ఎంపీటీసీ, జెడ్పి టి సి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు,ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల డైరీలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని,నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా,స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని,నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు పీపుల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పీ.టీ.సీ క్లస్టర్ మీటింగ్‌లో కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**జై భీమ్ న్యూస్ (జనగాం)**

తొర్రురు మండలం వెలికట్టే గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ క్లస్టర్ మీటింగ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతు ఇంటి ఇంటికి తిరిగి,ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారం లోకి వచ్చి 22 నెలలు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటంతో నేడు ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ఎర్రబెల్లి, ప్రజలకు పిలుపునిచ్చారు.



## మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ - గ్రామస్థుల దేహశుద్ధి

**ఆదిలాబాద్ జిల్లా (బెల్లంపల్లి) జై భీమ్ న్యూస్**

మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేసి నిరపరాధుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టిన ఓ యువకుడిని గ్రామస్థులు చితకబాదిన ఘటన బుచ్చయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అకెనపల్లికి చెందిన పొలంపల్లి అరుణ్ కుమార్ అధిక మద్యం సేవించి కారు వేగంగా నడిపి గ్రామంలోకి దూసుకెళ్లాడు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వారిని వెంటనే గ్రామస్థులు ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఆగ్రహావేశాలు చెలరేగి, స్థానికులు అరుణ్ కుమార్‌ను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అదేవిధంగా ఆయన కారు ధ్వంసం చేశారు. ఈ ఘటన మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ముప్పులను మరోసారి బహిర్గతం చేసింది. స్థానికులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన అరుముల్లా గణేష్‌ను సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

చిన్ననాటి నుంచే తల్లిదండ్రులను కోల్పోయి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని, ఎలాంటి ప్రైవేట్ కోచింగ్ లేకుండానే ఎంబిబిఎస్ సీటు సాధించిన అరుముల్లా గణేష్ ప్రతిభను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రశంసించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల గ్రామానికి చెందిన గణేష్, కష్టాలను తట్టుకుని సాధించిన విజయాన్ని ఎమ్మెల్యే “స్ఫూర్తిదాయకం”గా అభివర్ణించారు. ఈ సందర్భంగా గణేష్ ఎమ్మెల్యే హనుమకొండ సుబేదారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా, శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు, వైద్య విద్య కోసం అవసరమైన పరికరాలను అందజేస్తూ భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గణేష్ వైద్య విద్య కొనసాగించేందుకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు దామెర ఆనందం, సౌరం ప్రభాకర్, మాణిక్యం, అభికేషం, సౌరం అభిలాష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జై భీమ్ న్యూస్ ( హనుమకొండ ) :**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## అమెరికాలో దుండగుడి కాల్పులో హైదరాబాద్ యువకుడు మృతి



**జై భీమ్ న్యూస్ (యూ.ఎస్.ఏ) :**

టెక్సాస్‌లో డెంటల్ సర్జరీలో మాస్టర్స్ చదువుతూ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్న పోలే చంద్రశేఖర్(27).. గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తున్న సమయంలో పోలే చంద్రశేఖర్‌పై కాల్పులు జరిపిన దుండగుడు.కాల్పుల్లో పోలే చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి.. ఎల్బీనగర్‌లోని మృతుడు చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

**శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం**
**కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ**
**బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్**

**న్యూఢిల్లీ,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ఃాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# యాదాద్రిలో భక్తుల కిటకిట

**నిండిపోయినక్యూలైన్లు**

**యాదాద్రి,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం కావడంతో భక్తుల రాక పెరిగింది. లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. స్వామి వారి సర్వదర్శనానికి రెండు గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి ఒక గంట సమయం పట్టింది. ఆదివారంతో దసరా సెలవులు ముగియనుండడంతో.. యాదాద్రి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అందులోనూ శనివారం కావడంతో.. భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. అధికారులు, పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల రద్దీ ఆదివారం మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# గురుకుల విద్యార్థులకు పచ్చకామెర్లు

**ఇప్పటికే ఇద్దరి మృతితో ఆందోళన**

**పార్వతీపురం,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

పచ్చకామెర్లు, విష జ్వరాలతో పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థినులు హడలిపోతున్నారు. కురుపాం బాలికల గురుకుల పాఠశాలలో 60 మంది పచ్చకామెర్లతో బాధపడుతున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందారని, మరో 19 మందిని మెరుగైన వైద్య పరీక్షల కోసం కేజీహెచ్‌కు తరలించామని సూపరింటెండెంట్ వాణి తెలిపారు. దసరా సెలవులకు బాలికలు ఇళ్లకు వెళ్లారని, అక్కడి నుంచి వచ్చాక వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించిందన్నారు. కురుపాం గురుకుల పాఠశాలలో 38 మందికి పచ్చకామెర్లు తీవ్రంగా ఉన్నాయని చెప్పారు. వైద్య బృందం కురుపాం గ్రామంలో నీటి నమూనాలను సేకరించిందని, పీడియాట్రిక్ వైద్యులు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

# లోతుకుంటలో అగ్నిప్రమాదం

**ఆరుదుకాణాలు అగ్నికి ఆహుతి**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధి లోతుకుంట వద్ద ఓ దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. లోతుకుంట ప్రధాన రహదారి పక్కనే ఉన్న సైకిల్ దుకాణంలో చెలరేగిన మంటలు ఇతర దుకాణాలకు వ్యాపించడంతో అగ్నిప్రమాద తీవ్రత పెరిగింది. ఈ అగ్ని ప్రమాద ఘటనలో ఆరు దుకాణాలు దగ్ధం కాగా ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సకాలంలో ఘటన స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దుకాణాలలో అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించి ఇతర దుకాణాలకు మంటలు వ్యాపించినట్లు అగ్నిమాపక అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

## లండన్‌లో గుండెపోటుతో తెలంగాణ యువకుడు మృతి

**జగిత్యాల,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఏనుగు మహేందర్‌రెడ్డి(26) లండన్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన రెండు సంవత్సరాల క్రితం పీజీ చేసేందుకు లండన్ వెళ్లి ఇటీవలే పూర్తి చేశారు. వర్క్ వీసా కూడా వచ్చింది. మహేందర్ తండ్రి రమేశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. యువకుడి మృతి పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

# దేశంలో ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ !




**జై భీమ్ న్యూస్ (ఖమ్మం)**

రాష్ట్రము లో ఉమ్మడి పది జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు కు అనుకూలం టార్గెట్ రీచ్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక మంత్రి తుమ్మల,స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి! ఉమ్మడి ఖమ్మం జిల్లా: దమ్మపేట మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామ సమీపంలో తెలంగాణ ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కోటయ్య ఆయిల్ ఫామ్ గార్డెన్ లో ఆయిల్ పామ్ రైతు అవగాహనా మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరయ్యారు. సభ ప్రారంభం లో జంగా రాఘవ రెడ్డి మాట్లాడారు, తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలలో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసము ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని పేర్కొన్నారు. ఈ సభలో ఆలపాటి ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫార్మ్ రైతు ప్రెసిడెంట్ గా ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు రెండు లక్షల 70 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగులో ఇప్పటికే ఉందని రానున్న కాలంలో 11 లక్షల ఎకరాలు సాగు టార్గెట్ కు చేరుకునేందుకు ఈ మీటింగ్ రైతులకు ఉపయోగమని తెలిపారు.దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం తక్కువగా ఉన్నందు న తెలంగాణ కు ఆయిల్ పామ్ రైతులకు సువర్ణ అవకాశం మన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సహకారంతో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఆయిల్ పాం సాగు శరవేగంగా ముందుకు వెళ్తుందన్నారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఆధునిక టెక్నాలజితో ఆయిల్ పాం ప్రాసెసింగ్ మిల్ ఎర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజాపాలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ముఖ్యమంత్రితో చర్చించి,నర్మెట్టలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆయిల్ పామ్ కర్మాగారం స్థాపనకు అన్ని రకాల అనుమతులు ఇచ్చారు.ఈ ఫ్యాక్టరీని అతి త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభిస్తామని రైతులు ఈ విషయం మీ మీ ప్రాంత రైతు లకు ఈ విషయం పై చెప్పాలని రైతులకు పిలుపు నిచ్చారు. అయిల్ పామ్ సాగు లో తెలంగాణ రాష్ట్ర విజయానికి పూర్తి క్రెడిట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కే చెందుతుందని జంగా రాఘవరెడ్డి తెలియజేశారు.లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు తెలంగాణలో 11 లక్షల ఎకరాలు పూర్తిచేసే దిశగా తుమ్మల గారు ముఖ్యమంత్రిని ఒప్పించి ముందుకు తీసుకెళ్తున్నారు.దీనితో పాటు రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు,నర్సరీలు,కర్మాగారాలు,డ్రిప్ పద్ధతి,అంతర పంటలు అందించేందుకు చర్యలు జరుగుతున్నాయి.ఆయిల్ ఫామ్ రైతులకు అందుబాటులో ఉండేలా 11 జిల్లాలలో కొత్త ఫ్యాక్టరీలు నిర్మిస్తాము.అప్ టైప్ మొక్కలు వస్తే వాటి స్థానం లో వెంటనే గుర్తించి నాణ్యమైన మొక్కలు అందేలా చర్యలు తీసుకుంటామని అందుకు ఇప్పటికే నర్సరీ స్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.రైతులకు కనీస హామీధర రైతులకు భరోసా కల్పించేందుకు,రాష్ట్ర సంఘం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,ప్రతి మెట్రిక్ టన్నుకు ఎఫ్.ఎఫ్.బి రూ. 25,000/- నుండి రూ. 30,000/- వరకు కనీస హామీ ధర అమలు చేయించేందుకు కృషి చేస్తోందన్నరు.ఈ మీటింగ్ ఉద్దేశం రైతులకు ఉత్తమ సేవలు అందించడానికి,ఆయిల్ పామ్ సాగు అవకాశాలు, పద్ధతులు,అనుభవాలను పంచుకునేందుకు,రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల రైతులు%-%ప్రైవేట్ కర్మాగార ప్రాంత రైతులు కూడా పాల్గొని,తమ అనుభవాలను, పంచుకుంటూ,సంఘటితంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి,పాత దిగుమతి ప్రకారమే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి రైతు సోదరులారా మీరంతా ఆయిల్ ఫామ్ వేసి ఎకరానికి లక్ష రూపాయలు నెలకు ఆదాయం సంపాదించేలా ముందుకు సాగాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సత్తుపల్లి కొత్తగూడెం.శాసనసభ్యులు జారే ఆదినారాయణ , మట్టా రాగమయి,కునంనేని సాంబశివరావు ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా




**ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ**
**గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం**
**అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం**
**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు**
**రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్**

**విజయవాడ,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నరు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్ధిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచిపోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు

**దాడులుచేసి తయారీ కేంద్రం గుర్తింపు**
**రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం**
**నిర్వాహకులపై కేసులు నమోదు**

**మదనపల్లి,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. భారీ ఎత్తున మద్యం తయారు చేస్తున్న యూనిట్‌ను పట్టుకున్నారు. నకిలీ మద్యంతో రెడీగా ఉన్న వాహనాన్ని సీజ్ చేశారు. సీసాల మీద ఉన్న లేబుళ్లను స్కాన్ చేయడంతో.. అక్రమ మద్యం తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే దాడులు నిర్వహించి.. రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. పలు ప్రభుత్వ మద్యం దుకాణాలు సహా.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలో ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నకిలీ మద్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. 15 వేల నకిలీ మద్యం సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1,500 లీటర్ల ÷-లబెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, మూతలు, స్టిక్కర్లు, తయారీ పరికరాలు, ఇతర సామగ్రితోపాటు సరఫరాకు వినియోగిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, ఆనందన్, ఒడిశా బ్రహ్మపుర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన సయ్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజును అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు, రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. జనార్దన్‌రావు, రాజు, ములకల చెరువులోని రాక్ స్టార్ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో వర్షం

**హెచ్చరిక జారీ చేసిన విపత్తు నిర్వహణ సంస్థ**
**పలు జిల్లాల్లో వర్షంతో ఏరులైన వరద**
**తిరుమలలో భారీ వర్షం..తడిసి ముద్దయిన భక్తులు**
**పీలేరులో అత్యధిక వర్షపాతం నమోదు**

**అమరావతి,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని రెడ్ అలర్ట్, అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి నది ఉద్ధృతి వల్ల పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ డివిజన్, జియ్యమ్మవలస మండలం బాసంగి నిర్వాసిత గ్రామం ముంపునకు గురైంది. దీంతో ఇళ్లు, పాఠశాల తరగతి గదుల్లో నీరు చేరి గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితియ నెలకొంటోంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలు తెలుసుకోడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, అధికారులు నిర్వాసిత గ్రామాలను పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలకు నాగావళి నది ఉప్పొంగింది. సిగడం మండలంలోని బొడ్డేపల్లి రైల్వే అండర్‌పాస్‌లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో శ్రీకాకుళం-తాడివలస వెళుతున్న ఓ ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుంది. బస్సు ఇంజిన్ ఎంతకీ స్టార్ట్ అవకపోవడంతో జేసీబీ సాయంతో బస్సును వరద నీటి నుంచి బయటకు తీశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏటా వర్షాకాలంలో రైల్వే అండర్‌పాస్ లోకి వరద నీరు చేరుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వరద ప్రవాహం ఊరును చుట్టుముట్టడంతో రాకపోకలు సాగించేందుకు ఆ గ్రామస్థులకు తాడే దిక్కైంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో కురిసిన భారీ వర్షాలతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరద ప్రవాహంతో శివరాంపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్డుపై భారీగా వరద నీరు చేరడంతో.. స్థానికులు తాడు సాయంతో వరదలో ఈదుకుంటూ ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల రహదారులు జలమయం అయ్యాయి. మధురానగర్, సత్యనారాయణపురం, అశోక్ నగర్, ఎమ్మార్ పల్లి, వైకుంఠపురం, వెస్ట్ చర్చి, ఎన్టీఆర్ కూడలి, కొర్లగుంట, లీలామహల్ కూడలితో పాటు పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పలుచోట్ల మ్యాన్‌హోల్స్ పొంగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి కాలువలు పొంగి పొర్లుతున్నాయి. తిరుమలలో శనివారం వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వాన రావటంతో దర్శనానంతరం గదులు, లడ్డూ విక్రయాశాలకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్ష ప్రభావంతో తిరుమల కొండపై చలి తీవ్రత పెరిగింది. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బస్టాండ్ ఆవరణలో మోకాళ్ల లోతు వరకు వాన నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల్లోకి సైతం వాన నీరు చేరింది. దీంతో ప్రయాణికులు కుర్చీల్లో కూర్చోలేకపోతున్నారు. శనివారం ఉదయం పీలేరు పట్టణంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## అభిమాని పెళ్లికి హాజరైన లోకేశ్

**అమరావతి,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

తన పెళ్లికి రావాలని ఓ అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన మంత్రి లోకేశ్ అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షమయ్యారు. దీంతో ఆ అభిమాని నోట మాట రాలేదు. 2023 ఆగస్టు 20న నారా లోకేశ్ విజయవాడలో నిర్వహించిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభించింది. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ(భవ్య) యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ అభిమానిగా మారింది. తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వాన పత్రిక పంపించారు. అకస్మాత్తుగా అభిమాన నేత తమ ఇంటికి రావడంతో భవ్యతో పాటు ఆమె తల్లిదండ్రులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

# అమెరికాలో దుండగుడి కాల్పులు





**హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి**
**సిఎం రేవంత్ దిగ్భ్రాంతి..హరీష్ రావు పరామర్శ**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్÷-లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు.బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## అన్నదాన కార్యక్రమం వద్ద ప్రమాదం

**మరుగుతున్న గంజి పడి చిన్నారులకు గాయాలు**
**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

**విశాఖపట్టణం,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలావున్నాయి. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు. ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

## ముత్తుకూరులో ఆటోలతో ర్యాలీ

**డ్రైవర్లకు చెక్కులు అందచేసిన సోమిరెడ్డి**

**నెల్లూరు,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్దిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు. వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్దిదారులు జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ది చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

## స్థానిక ఎన్నికలపై బిజెపి దృష్టి

**జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీమెన్ కమిటీ**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.

## మరిన్ని ప్లాట్లను విక్రయించనున్న హౌజింగ్ బోర్డు

**ఈ నెల 6 నుండి 20 వరకు వివిధ ప్రాంతాల్లో వేలం**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ హౌసింగ్ బోర్డు మరిన్ని ప్లాట్ల విక్రయానికి సిద్ధం అయ్యింది. ఈ నెల 6 నుండి 20 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 100 ప్లాట్ల వేలాన్ని నిర్వహించనుంది. గత నెలలో ఈ వేలానికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వేలం మేడ్చల్, ఐఖఊః, నాంపల్లి, నిజామాబాద్, గద్వాల, సదాశివపేట, రావిర్యాల వంటి ప్రాంతాల్లో జరుగుతుంది. వేలంలో రెసిడెన్షియల్, కమర్షియల్, ఓపెన్ ప్రతి ప్లాట్‌కు ప్రత్యేకంగా రిజర్వ్ ప్రైస్ నిర్ణయించబడింది. తగిన రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత ఓ÷ుఅ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా వేలం జరగనుంది. హౌసింగ్ బోర్డు అంచనా ప్రకారం, ఈ భూముల వేలం ద్వారా సుమారు 200 నుండి 300 కోట్ల రూపాయల వరకు ఆదాయం రావొచ్చు. ఈ విధంగా రాష్ట్రానికి అదనపు రాబడి వచ్చినట్టే, పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా వేగవంతం అయ్యే అవకాశం ఉంది. ప్లాట్ల వేలం ద్వారా జనరేటెడ్ రెవెన్యూని వివిధ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్త హౌసింగ్, రోడ్డులు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్లు వంటి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు.

# ఎర్రగడ్డ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలిపించాలన్న పొన్నం**

**హైదరాబాద్,అక్టోబర్4(జై భీమ్ న్యూస్):**

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎలా గెలిపించారో.. జూబ్లీహిల్స్ లోనూ గెలిపించాలని కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు . జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి తీసుకున్నారని.. కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ ఎర్రగడ్డ డివిజన్ లో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రగడ్డ డివిజన్ లోని 2.16 కోట్ల రూపాయల వ్యయంతో నటరాజ్ నగర్, శంకర్‌లాల్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్ వద్ద అఅ రోడ్లు వేయడం / నటరాజ్ నగర్, బంజారా నగర్, కమ్యూనిటీ హాల్‌ల పునరుద్ధరణ కు శంకుస్థాపన పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి ,మీర్జా రియాజ్ హాల్ హసన్ ఎఫండీ, కౌసర్ మొహినుద్దీన్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్, ÷ూర్పొరేటర్ సీఎన్ రెడ్డి ,నవీన్ యాదవ్, అజారుద్దీన్,జోనల్ కమిషనర్ హేమంత్ ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.ఎర్రగడ్డ డివిజన్ లో 2.16 లక్షల రూపాయల తో సీసీ రోడ్లకు / కమ్యూనిటీ శంకుస్థాపన చేశామని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. 54 లక్షల రూపాయలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నాం. పక్కన ఉన్న స్థలం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నాం..రేపటి నుండి పనులు ప్రారంభం అవుతాయని.. వాకింగ్ ట్రాక్ ,పిల్లల గేమ్స్ తదితర ఏర్పాటు చేస్తారు..అధికారులకు ఇప్పటికే ఆదేశించామన్నారు. డ్రింకింగ్ వాటర్ ,శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతి తో ఓట్లు అడగాలని చూస్తున్నారు..ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారు. కంటోన్మెంట్ ఎన్నికల మాదిరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు..అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేస్తున్నామని.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి జోడెద్దుల మాదిరి పని చేస్తుందని ఆయన అన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# ఓటీటీలోకి మిరాయ్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాపడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.








## స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ

నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లా డారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బం దులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి (÷ూసతిట।లతి) కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

# పుకార్లకు ఫుల్‌స్టాప్

### నిశ్చితార్థం చేసుకున్న గీగోవిందం జంట

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM